దేశ్‌ముఖ్ ముందుంచాడు ఆ పేపర్స్‌ని సుబాష్‌చంద్ర.

హిందీ నటి పూజాబేడీతో తను స్పెషల్గా తీయించుకున్న ఫోటోలు, ఇంటర్వ్యూలు.... అప్పటికే వేరే హీరోయిన్స్‌తో దేశ్‌ముఖ్ దిగిన ఫోటోల పేపర్ కటింగ్స్ మహంతకు చేరాయి.

అందుకే మహంత తన కొడుకు విషయంలో అంత అజాగ్రత్తగా వున్నది.

"గుడ్! కరెక్ట్ టైమ్‌కి వచ్చాయన్న మాట.......మహంత ఎడ్రస్‌కి కొన్ని పోస్ట్ చెయ్యి" సీరియస్‌గా చెప్పాడు దేస్‌ముఖ్.

"గంట క్రితమే ఎయిర్ మెయిల్ ద్వారా పంపే ఏర్పాటు చేశాను సర్."

"వెరీగుడ్! ఫస్ట్ టైమ్ డెలిగేట్స్ మీటింగ్స్‌కి నిశాంతతో వెళ్ళాడన్న విషయం తెలుసుకున్న టైమ్‌కే యీ పేపర్స్ కూడా వెళతాయి కదూ?" అడిగాడు దేశ్‌ముఖ్.

"ఎస్ సర్."

"అప్పుడు మహంత కన్‌ఫ్యూజ్ అయిపోతాడు కదూ?"

"ఎస్ సర్."

"టోటల్ కన్‌ఫ్యూజన్.......ఇంటర్నేషనల్ నెట్‌వర్క్‌కి కూడా అందని వింత కన్‌ఫ్యూజన్."

"మిమ్మల్ని ఏ రకంగా సస్పెక్ట్ చేయడానికి అవకాశం వుండదు సార్. ఎందుకంటే లోకం దృష్టింలో మీరు అవుటాఫ్ మూడ్స్ కదా?" సుభాష్‌చంద్ర నవ్వకుండా చెప్పాడు.

"కదూ" గర్వంగా నవ్వాడాయన సంతృప్తిగా, హుందాగా నవ్వాడాయన.

* * * * * * * * * *

సరిగ్గా అదే సమయంలో-

ముస్సోరీ నుంచి బయలుదేరిన పి-68 ఎయిర్ క్రాఫ్టులో-

"నీకూ, నాకూ రెక్కలుంటే ఎంత బాగుంటుందో కదూ" గబుక్కున బుగ్గ మీదకు వంగుతూ అన్నాడు సిద్ధార్థ.

"హుష్......పైలెట్" మెల్లగా గొణిగింది నిశాంత.

"ప్రతిదానికీ అడ్డు చెప్పడం ఆడవాళ్ళ ప్రథ లక్షణం కదూ?" ఆమె చేతి మీద గిచ్చుతూ అన్నాడతను.

"అడ్డు చెప్పడం అంటే వద్దని చెప్పడం కాదు. ఎందుకంటే గోరింటాకు చేతి వేళ్ళకే పెట్టుకుంటారు అలాగే పిల్లల్ని బుగ్గమీదే ముద్దు పెట్టుకుంటారు. ఇష్టపడే అమ్మాయిని ముద్దు పెట్టుకోవాల్సింది. బుగ్గమీద కాదు" సిగ్గుపడుతూ అంది.

"ఓ కె........... అర్థమైంది ప్రియతమా" అతని పెదవులు నెమ్మదిగా ఆమె పెదవుల్ని చుంబించాయి.

సరిగ్గా కొంచెం నిమిషాలు గడిచాయి.

దూరంగా బొంబాయి మహానగరంలో అంధేరీ ఇండస్ట్రియల్ ఏరియా పైన గాలిపటంలా ఎగురుతోంది ఎయిర్ క్రాఫ్ట్.

శాంతా క్రజ్ ఎయిర్ పోర్టు కంట్రోల్ టవర్ ఆఫీషియల్స్‌తో పైలెట్ మాట్లాడడం వినబడుతోంది.

నీలపు సముద్రాన్ని వింతగా చూస్తున్నాడతను.

సరిగ్గా అప్పుడు స్టార్టయింది ట్రబుల్. ఒక్కసారిగా పైలెట్ నుదుటమీద చెమట్లు పట్టేశాయి.

ఫ్యూయల్ ఇండికేటర్ వేపు చూశాడు . జీరో దగ్గర ఆగిపోయింది. అంతలోనే రెడ్ సిగ్నల్ వెలిగింది.

తన చేతుల్లోంచి విమానం కంట్రోల్ తప్పుతోందన్న విషయం గమనించిన పైలెట్ గాభరాగా అరిచాడు.

“సర్......ప్రాబ్లమ్......”

నిశాంతతో హుషారుగా మాట్లాడుతున్న అతను ఒక్కసారిగా వులిక్కిపడ్డాడు

గబుక్కున సీట్లోంచి లేచాడు.

“సర్.........ఫ్యూయల్ అయిపోయింది” పైలెట్ గొంతు బొంగురుగావిన్పించింది.

సరిగ్గా అదే సమయంలో టైరు ఫ్లాప్స్ క్లోజ్ కాకపోవడంతో విమానం నిర్ణీత ఎత్తుకు ఎగరలేక నెమ్మదిగా కిందకు దిగిపోతోంది.

“కంట్రోల్ రూమ్.......కంట్రోల్ రూమ్” ఎయిర్ క్రాఫ్టు పరిస్థితిని కంట్రోల్ రూమ్‌కు తెలియచేయడానికి కెప్టెన్ ప్రయత్నిస్తున్నాడు.

“వాట్ హేపెండ్ మిస్టర్?” కంగారుగాముందుకొచ్చిన సిద్ధార్థ పరిస్థితి అర్థం చేసుకోడానికి కొద్దీ క్షణాలే పట్టింది.

దాదాపు ఏడుపు ముఖం పెట్టేశాడు పైలెట్.

ఫ్యూయల్ ఇండికేటర్ వేపు అంచెలంచెలుగా కిందకు సముద్రం నీళ్ళ మీదకు దిగిపోతున్న విమానాన్ని చూశాడతను.

“ఏమైంది సిద్ధార్థ?” గాభరాగా అడిగింది ఆమె.

“డోంట్ ఎఫ్రైడ్ స్మాల్ ప్రాబ్లమ్” అది చిన్న ప్రాబ్లమ్ కాదని అతనికి తెలుసు ఏ మాత్రం ఆలస్యం జరిగినా కొన్ని నిమిషాలలో విమానం సముద్రంలో కూలిపోతుందని అతనికి తెలుసు.

విమానం పైకి ఎగరడానికి అవసరమైన ప్రయత్నాలన్నీ చేస్తున్నాడు పైలెట్.

సరిగ్గా అదే సమయంలో--

ఇంజన్ శబ్దం మారింది

"వాటీజ్ ద ఎయిర్ క్రాఫ్ట్స్ నార్మల్ నాయిస్" అడిగాడతను.

"నైన్టీ టు వన్‌ట్వంటీ డెసిబెల్స్" వెంటనే చెప్పాడు పైలెట్.

ఆ నాయిస్ రాను రానూ పెరుగుతోంది.

అతని ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో వేగం హెచ్చింది.

సేఫ్టీ మేజర్స్‌ను పాటిస్తున్నాడు పైలెట్. అదే సాధరణ ప్రదేశంలో అయితే జాగ్రత్తగా లాండ్ చేయడానికి అవకాశం వుంది. కానీ సముద్రం.

సముద్రంలో కూలిపోయే ముందు ఇంజన్ పేలిపోడానిక్కూడా అవకాశం వుంది.

"సార్.......పారాచ్యూట్స్ ఓపెన్ చేస్తాను. దూకెయ్యండి......ఈ సమయంలో ఇంతకంటే ఏం చేయలేం" నిస్సహాయంగా అన్నాడు పైలెట్. అతని కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

"ఎనిథింగ్ అల్టర్‌నేటివ్....."

"నో సర్.......ఎక్సెప్టు జంపింగ్. నో మోర్ ఆల్టర్‌నేటివ్ కమాన్ స్పీక్ అరుస్తున్నట్టుగా అన్నాడు పైలెట్.

ఇంజన్‌లో శబ్దం రాను రానూ మరింత ఎక్కువవుతోంది. దారం తెగిపోయిన పెద్ద గాలిపటంలా వుంది విమానం.

ఎయిర్ క్రాఫ్ట్ శబ్దంలో మాటలు విన్పించడంలేదు.........

సాధరణంగా మనిషి గుండె చప్పుడు పది డెసిబల్స్ వుంటుంది. చెట్లగాలి చప్పుడు 20 డెసిబల్స్, ఇద్దరువ్యక్తులు మాట్లాడుకునేటప్పుడు ఇరవై నుంచి ముప్ఫై డెసిబల్స్, గడియారం చేసే చప్పుడు ముప్ఫై డెసిబుల్స్, రేడియో, లేదా టెలివిజన్లో శబ్దం చప్పుడు యాభై నుంచి అరవై డెసిబల్స్, మనిషి గట్టిగా అరుస్తూ మాట్లాడేప్పుడు అరవై డెసిబల్స్, ఆఫీసు వాతావరణంలో చప్పుడు అరవై డెసిబల్స్, పిల్లలు అడుకునే డప్పుడు శబ్దం అరవై నుంచి ఎనభై డెసిబల్స్, వాక్యూమ్ క్లీనర్ ఎనభై డెసబల్స్, ట్రాఫిక్ శబ్దం అరవై నుంచి తొంభై డెసిబల్స్, స్పోర్ట్స్ కారు 80 నుంచి 95 డెసిబల్స్, హెవీ ట్రక్ శబ్దం తొంభై నుంచి వంద దెసిబల్స్, మోటారు సైకిల్ 105, ఉరుము, మెరుపుల శబ్దం110, ఎలక్ట్రానిక్ మ్యూజిక్ 110, జెట్ టేకాఫ్(వందమీటర్ల దూరంలో) 120, జెట్ ఇంజన్(25 మీటర్ల దూరంలో) 140 డెసిబల్స్,స్పేస్ వెహికల్ దిగుతున్నప్పుడు 140-170 డెసిబల్స్ వుంటుంది. ఈ శబ్దం పరిధి దాటితే ప్రకృతి గాని, మనిషి గానీ ప్రమాదంలో పడినట్టు లెఖ్ఖ! వాతావరణ కాలుష్యం ప్రారంభమయేది ఈ దశ నుంచే.

నిశాంత వంటిమీద నెమ్మదిగా చెమట పట్టడం ప్రారంభమైంది. ఏం జరుగుతుందిప్పుడు.....

ఊహించడానికే భయంగా వుంది. సిద్ధార్థ ముఖంవైపు, పైలెట్ వైపు గాభరాగా చూస్తోంది.

"ఇంకో మూడు నిమిషాల తరువాత ఇంజన్ పని చెయ్యదు సర్"

ఇంగ్లీషులో చెప్పాడు పైలెట్.

"ముందుగా ఎందుకు చూసుకోలేదు.......?" కోపంగా నిశాంత.

ఒక్కసారి ఆమె కళ్ళముందు తండ్రి, తన ఊరు, తన పేదరికం, తన జీవితంలో తలవని తలంపుగా జరిగిన అనూహ్యమైన మార్పులు, సిద్ధార్థతో నాటకీయంగా పరిచయం, జరుగుతున్న డ్రామా......తన గతాన్ని గుర్తుచేసే బాధామయ ఆక్రోశం-

అన్నీ అన్నీ ఒక్కసారిగా సినిమా రీళ్ళలా కళ్ళముమ్దు కదలాడుతున్నాయి.

"సిద్ధార్థా!" భయంగా అతని భుజాన్ని పట్టుకుంది. ఆమె చేతి వేళ్ళ వణుకుతున్నాయి.

బయటకు గంభీరంగానే వున్నా, సిద్ధార్థ పరిస్థితి కూడా అలాగే వుంది.

క్షణ క్షణం ధైర్యాన్ని చిక్కబట్టుకుంటున్నాడతను.

"మిస్టర్ సిద్ధార్థ! జంప్......జంప్.....ఐసే" అరుస్తున్నాడు.

"ఆఖరి ప్రయత్నం మనమేం చెయ్యలేమా?" అలా అడుగుతున్న సిద్ధార్థ వేపు పిచ్చివాడిని చూసినట్టుగ చూశాడు పైలెట్.

"సారీ సర్! నో ఛాన్స్ సర్" విషాదంగా అన్నాడు పైలెట్. తన నెల రక్షించుకోవాలో ఒక పక్క ఆలోచిస్తున్నాడతను.

"ఇంకో పది నిమిషాలు ఇంజన్ పనిచేస్తే మనం సేవ్ అయిపోతామా?" అడిగాడు అతను.

"ఎస్ సర్!"

ఒకే ఒక్క క్షణం సిద్ధార్థ బ్రెయిన్‌లో ఏదో ఆలోచన మెరుపులా మెరిసింది. ఇంజన్ వేపు చూశాయి అతని కళ్ళు.

"ఓపెన్ ద ఫ్యూయల్ డోర్."

మరో మాట మాట్లాడకుండా పైలెట్ ఫ్యూయల్ ట్యాంక్ డోర్‌ని ఓపెన్ చేశాడు.

లోనికి తొంగి చూశాడు సిద్ధార్థ కొద్దిగా మాత్రమే వుంది పెట్రోల్.

తలెత్తి పక్కకు చూశాడు. నిశాంత అతని ముఖంలోకిఆశ్చర్యంగా చూస్తోంది.

"నిశా! నువ్వు కొంచెం దూరంగా వెళ్ళి, వెనక్కి తిరుగు" మరే ప్రశ్నా వెయ్యకుండా చివరిసీటు దగ్గరకెళ్ళి నిలబడింది.

ఏం చెయ్యబోతున్నాడు అతను.

సముద్రానికి, విమానానికి మధ్య పది మీటర్ల దూరం మాత్రమే వుంది.

విమానం పక్కకు ఒరిగిపోకుండా బ్యాలెన్స్ చెయ్యడానికి పైలెట్ నానా తంటాలు పడుతున్నాడు.

మరే మాత్రం ఆలస్యం చెయ్యలేదు సిద్ధార్థ.

అతని కుడిచేయి ఫ్యాంట్ జిప్ మీదకు వెళ్ళింది.

ట్యాంక్‌లో యూరిన్ పాస్ చేస్తున్న అతని వేపు విచిత్రంగా చూస్తున్నాడు పైలెట్.

అయిదు నిమిషాలు గడిచాయి.

"యూ డూ ఇట్ ఇన్ సీమ్ వే........" జిప్ పెట్టుకుటూ అన్నాడు అతను.

పైలెట్ కూడా యూరిన్ పాస్ చేశాడు.

"ఇంజన్‌ని రైజ్ చెయ్యి........" సిద్ధార్థ చెప్పినట్లుగానే చేశాడు.

సముద్ర అలల్ని తాగడానికి సిద్ధంగా వున్న విమానం, అకస్మాత్తుగా పైకి లేవడంతో.......

సంతోషం పట్టలేక వెర్రిగా కేక పెట్టాడు పైలెట్

ఉద్వేగంతో చప్పట్లు చరిచింది నిశాంత.

నెమ్మదిగా, నెమ్మదిగా పైకి లేచి ఆకాశంలోకెళుతున్న విమానాన్ని చూసి సంతృప్తిగా నిట్టూర్చాడు సిద్ధార్థ.

"హౌ కెన్ ఇట్ పాజిబుల్....." నిశాంత మనసులోని ప్రశ్నను పైలెట్ వేశాడు.

నవ్వాడు సిద్ధార్థ.

"యుద్ధ సమయల్లో ఇలాంటి ప్రాబ్లమ్ వచ్చినప్పుడు విస్కీ, రమ్‌ని ఫ్యూయల్‌గా వెయ్యడం విన్నా నేను సేమ్ హైడ్రాలిక్ సిస్టమ్ ఇక్కడ కూడా అలోచిస్తూ విచారంగా కూర్చోవడం కన్నా, నిన్ను ప్రమాదానికి వదిలేసి,మా ప్రాణాల్ని రక్షించుకోవడం కన్నా, వచ్చిన ఐడియాని అవరణలో పెట్టాను దట్సాల్........." వెనక్కి నడుస్తూ అన్నాడు సిద్ధార్థ.

"యూ ఆర్ జీనియస్ సర్......."పొగడ్తగా అన్నాడు పైలెట్

అతని మనసు ఉత్సాహంతో ఉరకలు వేస్తోంది......నిశ్చేష్టురాలై పోయి సిద్ధార్థవేపు గుడ్లప్పగేంచి చూస్తోంది నిశాంత.

"మనం బ్రతుకుతామని అనుకోలేదు."

"నువ్వసలు భయపడలేదా.....?" అతనిచేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది నిశాంత.

"భయం........భయపడే వాడికెప్పుడూ జీవితం అందదు. భయస్తుడికి, పిరికివాడికి జీవితం గాల్లో విమానంలాగే వుంటుంది....." దగ్గరౌతున్న ఎయిర్‌పోర్టువేపు చూస్తూ అన్నాడు సిద్ధార్థ.

సముద్రంలో మునిగిపోయిందనుకున్న మహంత ఎయిర్ క్రాఫ్ట్ పైకి లేవడం, ఎయిర్‌పోర్టుకి రావడం వింతగా వుంది ఎయిర్‌పోర్టు సిబ్బందికి.

రన్‌వేమీద.

చిరునవ్వుతో విమానంలోంచి దిగిన సిద్ధార్థను, పైలెట్‌ను చుట్టు ముట్టేసారు సిబ్బంది.

పైలెట్ జరిగిన గమ్మత్తుని ఏకరువు పెడుతున్నాడు.

"ఇండియన్ ఏలియేషన్ హిస్టరీలో దిసీజ్ ఎ లాండ్ మార్క్" స్టేషన్ ఆఫీసర్ అతడ్ని పొగిడి, కరచాలనం చేసాడు.

ఎక్కడ నుంచొచ్చారో ప్రెస్ రిపోర్టర్స్, ఫోటోగ్రాఫర్స్. దిగ్రేట్ మహంత ఏకైక కొడుకు సిద్ధార్థని చూడడానికి ఎటూచూస్తే అటు జనం..........

సినిమా యాక్టర్ని చూస్తున్నట్టుగా చూస్తున్నారు.

"మనం పేపర్స్‌ని నమ్మకూడదు." అతడ్ని చూసి ఒకడు వ్యాఖ్యానించాడు.

"ఏం?" ఇంకోకాయన  అడిగాడు.

"అతను ఉమనైజర్ అయిపోయాడని, డ్రగ్స్‌కి బానిసయ్యాడని, మహంత ఎంపైర్‌కి పనికిరాడని, పేపర్స్ న్యూస్ చూసి నిజమేననుకున్నాను హి ఈజ్ గ్రేట్ ఇంటలెక్చ్యువల్......" నలభైఏళ్ళు పైలెట్‌గా పనిచేసిన ఆ వ్యక్తి అన్నాడు.

"ఇంటలెక్చ్యువల్‌కి వీక్‌నెస్‌లుండవా? చూడు......ఆ వెనక ఎలాంటి అమ్మాయిని వేసుకుని తిరుగుతున్నాడో........."చామన చాయలో, నిగనిగ మెరిసిపోతున్న నిశాంతను చూస్తూ అన్నాడు.

కారెక్కబోతున్న అతనికి ఆకామెంట్ వినిపించింది మౌనంగా నిశాంతవేపు చూసాడు. నిశాంత ఎక్కిన టాక్సీ జుహూ వేపు కదిలింది.

సిద్ధార్థ కారు నారిమన్ పాయింట్‌లోని ఓ బ్రాయ్ టవర్సవేపు పరుగులు తీసింది.

*   *   *   *   *   *   *   *   *   *

సరిగ్గా పది నిమిషాల తర్వాత, మడ్‌ఐలాండ్ లోని రహీజా సూట్‌లో ఫోన్ మోగింది.

దేశ్‌ముఖ్ రిసీవర్ అందుకున్నాడు.

"ప్రమాదం నుంచి చాకచక్యంగా సిద్ధార్థం తప్పించుకున్నాడు" ఆ వార్తవిని దేశముఖ్ డీప్ షాక్‌కి లోనయ్యాడు. అయినా వెంటనే తేరుతున్నాడు.

"నేను ద్వేషించేది మహంత వ్యక్తిత్వాన్ని. కానీ మహంత తెలివి తేటల్ని కాదు......సిద్ధార్థ మహంత కొడుకు. అపద సమయంలో యూరిన్ పాస్ చేస్తే ఎయిర్‌క్రాఫ్టు కొద్ది మైళ్ళు అయినా ఎగురుతుందని అరవై అయిదేళ్ళకు తెలిసింది. అతనికి పాతికేళ్ళకే తెలిసింది. మహంత పెంపకానికి యిదో నిదర్శనం."

"విమాన ప్రమాదం పరీక్షలో మీరు నెగ్గరా? అతను నెగ్గాడా." అడిగాడు అవతలి వ్యక్తి నవ్వాడు దేశ్‌ముఖ్.

“అతనిని బిజినెస్ డెలిగేట్స్ మీటింగుకి హాజరు కాకుండా చేయటములో నేను విఫలమయ్యాను” ఒప్పుకున్నాడు దేశ్‌ముఖ్.

* * * * * * * * * *

ఓబ్రాయ్ టవర్స్‌లోని ఏ.సి. కాన్ఫరెన్స్ హాలు విదేశీ ప్రతినిధుల్తో నిండిపోయింది.

సిద్ధార్థ గొంతు సవరించుకున్నాడు.

“డియర్ ఫ్రెండ్స్! మహంత బిజినెస్ వరల్డ్ గ్రూప్ సారధ్యంలో పోర్ట్‌ఏరియాల్లో సోలార్-పవర్డ్ హోటల్స్ నిర్మాణం చేపడుతున్న విషయంలో మీకు తెలుసు.......

సముద్రం నీళ్ళపై తేలియాడుతూ కనిపించే ఈ హోటల్స్ టూరిస్టులని విపరీతంగా ఆకర్షిస్తాయన్న విషయంలో సందేహంలేదు. సోలార్‌లని విపరీతంగా ఆకర్షిస్తాయన్న విషయం సందేహం లేదు. సోలార్ పవర్‌తో హోటల్ ఎలా నడుస్తుందని మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు. ద హోటల్ విచ్ విల్ యూజ్ సోలార్, విండ్ అండ్ వేవ్ ఎనర్జీ అండ్ టేక్ ఫ్రెష్‌వాటర్ ఫ్రమ్ ఏసి వాటర్ ఫ్యూరిఫికేషన్ ప్లాంట్. సముద్ర తీరాలలోనే కాకుండా షిప్ యార్డ్‌లలో కూడా నిర్మించాలని సంకల్పం......ఈ హోటల్స్‌లో 484 ఎపార్ట్‌మెంట్స్ వుంటాయి హెలికాప్టర్ లాండింగ్ పాడ్స్ కూడా వుంటాయి.........” చెప్పడమాపి హోటల్ ప్లాన్‌ని అందరికీ చూపించాడతను.

ఈ ఫ్లొటింగ్ మోటల్, సైక్లోన్ ఎతాక్స్‌ని తట్టుకోగలాగుతుందా?” ఓ జపానీయుడు ప్రశించాడు.

“ఓ........వైనాట్.......ఈ హోటల్స్‌ని మనం సముద్రం మధ్యలో కట్టడంలేదు.......సముద్రం ఒడ్డుకి మూడుకిలోమీటర్ల దూరంలో కడుతున్నాం” చెప్పాడతను.

“మిస్టర్ సిద్ధార్థ! ఈ నావల్ థాట్, డిజైన్ అండ్ ప్లానింగ్ అంతా మీదే కదా? సోలార్ సిస్టమ్ ఫ్లొటింగ్ హోటల్‌కి వుపయోగించుకోవాలనే ఆలోచన మీకెలా వచ్చింది?” ఓ అమెరికన్ ప్రశ్నించాడు.

అతనికి వెంటనే నిశాంత జ్ఞాపకానికొచ్చింది

ఒక రోజు యమునా బ్రిడిమీద నడుస్తూ నదివేపు చూస్తున్నప్పుడు

“ఈ నీళ్ళ మీద తేలే ఇల్లు కట్టుకుని మనిద్దరమే వుండిపోతే ఎంతో బాగుంటుంది కదూ?” అన్నాడతను.

“గాలి, వెలుతురు లేని ఇంట్లో పెట్టి అనార్కలీ, సలీమ్‌ల్లా వుందామనా నీ ఐడియా!” నవ్వుతూ అంది నిశాంత.

“నో .......నిశా! సోలార్ సిస్టమ్‌లోంచి మనం కరెంటుని సృష్టించవచ్చు” చెప్పాడతను.

“అలాగయితే ఇల్లేంటి......పెద్ద హోటల్ కట్టొచ్చుకదా? వెరయిటీగా వుంటుంది” క్యాజువల్‌గా

నిశాంత ముఖంలోకి సూటిగా చూశాడు ప్రశంసాపూర్వకంగా.